

అధికారులు, సిబ్బంది సమక్షంలో కొబ్బరి చెట్టు ఎక్కుతున్న మహిళ

# కొబ్బరి చెట్లెక్కిన మహిళలు

## బోర్డు ఆధ్వర్యంలో శిక్షణ

**వేగివాడ(పెదవేగి), న్యూస్‌టుడే:** కొబ్బరి చెట్టు ఎక్కాలంటే పురుషులు కూడా భయపడతారు... వేగివాడలోని మహిళలు మాత్రం ఎక్కేశారు. ఎక్కడమే కాదు, కొబ్బరి కాయలను కోశారు. ఇదంతా యంత్రాలు ద్వారా సాధ్యమైంది. కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా మహిళలు కూడా కొబ్బరి చెట్లు ఎక్కేందుకు వీలుగా యంత్రాలు తయారు చేశారు. వీటిపై చెట్లు ఎక్కే విధానాన్ని స్థానిక వేగివాడలోని కొబ్బరి అభివృద్ధి బోర్డులో శిక్షణ ఇచ్చారు. దీంతో శిక్షణ పొందిన మహిళలు 20 మంది గురువారం స్థానికంగా కొబ్బరితోటలో చెట్లు ఎక్కి, కాయలు కోశారు. మహిళలకు స్వయం ఉపాధికి వీలుగా కేంద్రం రాయితీతో ఉచితంగా ఈ యంత్రాలను అందిస్తున్నట్లు బోర్డు ఏడీ బిలిదంధ్ బరా తెలిపారు. యంత్రంతో పాటు మహిళలకు రెండేళ్లపాటు రూ.లక్ష బీమా కూడా వర్తిస్తుందని చెప్పారు. ఆసక్తి ఉన్న మహిళలకు ఈ శిక్షణకు హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర అధికారులు ధనశేఖర్, వి.రమేష్, వీఆర్వో లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.